# జీవిత మాధుర్యం

**విశ్వనాథ గణపతిరావు**

> వస్తువులు తీసుకెళ్ళిపోయిన పవన్ ఆరోజు రాలేదు. మరుసటి రోజు కూడా కనపడకపోయేసరికి మాధురి మనసు కీడు శంకించింది. గుండె దడదడా కొట్టుకోసాగింది..... తండ్రికి కబురుచేసి జరిగింది చెప్పింది.

మాధురి తన వైవాహిక జీవితం గురించి ఎన్నో కలలు కంది. పెళ్ళిచూపులనాడే స్నేహితురాళ్ళు ఆటపట్టిస్తే సిగ్గుతో పులకరించిపోయింది. జిలుగుపైట తెరను ముఖంపైకి దించుకుని ముసిముసిగా నవ్వుకుంది.

"గుడ్ సెలక్షన్!" అంది ఓ స్నేహితురాలు కిటికీ రెక్క కొద్దిగా తెరిచి హాల్లో కూర్చున్న పవన్‌ని చూసి!

"అతడి అందం, అతడు తొడుక్కున్న స్నఫ్ కలర్ సూట్‌కే అందం తెచ్చిపెట్టింది" అంది మరో స్నేహితురాలు.

"నీకతను నచ్చలేదని చెప్పేయవే! మా డాడీతో చెప్పి నేను ట్రై చేస్తాను" అంది అల్లరిగా జీన్ ఫాంట్ ధరించిన జాణ.

"ఛీ! ఏమిటే ఆ మాటలు! సిగ్గు లేకుండా!" అంది చిరుకోపం నటిస్తూ మాధురి.

"పోనిలే తల్లీ! నీ మొగుడ్ని ఎవరూ ఎత్తుకుపోరు! నువ్వేం కోపగించుకోకు" అంటూ అంతా వెళ్ళిపోయారు స్నేహితురాళ్ళు!

ఆ వెళ్ళటం మరలా శుభలేఖలు అందుకునే వచ్చారు. మాధురి పెళ్ళి శుభ ఘడియల్లో జరిగిపోవడం చూసి, అది మరపురాని సంఘటనగా మనసుల్లో నిలుపుకొని వెళ్ళిపోయారు.

పెళ్ళి జరిగిన రాత్రే శోభనం జరిపించేయాలనుకున్నారు పెళ్ళివారు. కాని ముహూర్తం కుదరక ఆరోజే కాకుండా మరుసటి రోజుకూడా వీలుపడలేదు. ఆ జాప్యం మాధురిలో ఉత్కంఠ తను కలిగించింది. స్వప్న లోకాలలో విహరించేలా చేసింది. తను సిగ్గుపడుతూ పూలపల్లకిలాంటి మంచంపై కూర్చుంటే పవన్ తెల్లని బట్టల్లో మిలమిలా మెరిసిపోతూ తన దగ్గరికి వచ్చి ముఖంపైకి జారిన మేలి ముసుగును తొలగించి సిగ్గుతో ఎర్రబడ్డ మోమును చూసి లజ్జా భారంతో సోలిపోతున్న కళ్ళపై చుంబించి, ఆమె రెండు భుజాలుపట్టుకుని పైకి లేపి అక్కున చేర్చుకున్నట్టు! ఎక్కడెక్కడో తిప్పి, ఏవేవో సుందర లోకాలు చూపించినట్లు! ఇటువంటి తియ్యని కలలతో ఎన్నో రాత్రులు నిద్రకు దూరమయి పోయింది మాధురి.

ఈ కలలతో కళ తప్పిపోతున్న కూతుర్ని చూసి ఆమె తల్లిదండ్రులు ఆందోళన పడిపోసాగారు. వియ్యంకుడితో మాట్లాడి పంతులుగార్ని బతిమిలాడి ముహూర్తం కుదిర్చి శోభనం ఏర్పాటుచేశారు.

కాని మాధురి తియ్యటి కలలు పండలేదు. ఎంతో మధురంగా ఊహించుకున్న ఆ రాత్రి శోభనం పెళ్ళికొడుకు పవన్ రానేలేదు. ఏదో పనుందని వెళ్ళినవాడు తెల్లతెల్లవారుతుండగా వచ్చాడు. వచ్చినవాడు విస్కీ ఎంత తాగాడో ఒంటిమీద స్పృహ లేకుండా వచ్చాడు. అతడ్ని ఆటో డ్రైవర్ కిందకు దించి గదికి తీసుకొచ్చాడు.

ఆటో డ్రైవర్ తలుపు తడితే నేలమీద దిండు వేసుకుని పడుకున్న మాధురి ఉలిక్కిపడి లేచి వచ్చి తలుపు తెరిచింది. తెరిచి భర్త పరిస్థితి చూసి కంగారుపడింది.

"ఏమయింది...?" అంత కంగారుగానే అడిగింది.

"ఏం కాలేదమ్మా! ఏదో పార్టీలో తాగారట! రాత్రి పన్నెండు గంటలకి నా ఆటో ఎక్కారు. నాలుగు అడ్రసులు చెప్పి ఇప్పటివరకూ తిప్పించారు. మీది ఐదో అడ్రసు. ఇదైనా సరైన అడ్రసేనా?" అన్నాడు అసహనంగా ఆటో డ్రైవర్.

ఆ మాటలు వింటూనే మాధురి గుండె పగిలిపోయింది. అప్పటివరకూ కన్న కలలు భగ్గున మండి మాడి మసైపోసాగాయి. తల గిర్రున తిరిగిపోయింది. కళ్ళు బైర్లు కమ్ముతుండగా తల పట్టుకుని తలుపుకి చేరబడిపోయింది.

ఆమె పరిస్థితిని గమనించని ఆటో డ్రైవర్ మరలా అన్నాడు.

"చూడండి... మీరు ఏమీ మాట్లాడకుండా ఉండిపోతే ఇతడ్ని మరలా ఆటోలో వేసుకుని మరో అడ్రస్‌కు తీసుకుపోవాల్సి వస్తుంది. లేకపోతే ఇతడి బరువు మోయలేక ఛస్తున్నాను" అన్నాడు.

తుళ్ళిపడింది మాధురి, అతడి మాటలకు. అందుకే అంది "అతడ్ని కాస్త ఇలా తీసుకొచ్చి మంచంమీద వేసెయ్ బాబూ!" అంది బతిమిలాడే ధోరణిలో.

"అయితే కరెక్టు అడ్రసుకు ఇప్పటికి వచ్చానన్నమాట!" అంటూ మంచంమీద వేసేసి డబ్బులు తీసుకుని వెళ్ళిపోయాడు ఆటో డ్రైవర్!

మంచంమీద వెల్లకిలా పడుకుని గుర్రుపెట్టి నిద్రపోతున్న భర్తను చూసిన ఆమెకు గుండెనెవరో పిండుతున్నట్టయింది. కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరగసాగాయి. మౌనంగా రోదించడం తప్ప మరేమీ చేయలేకపోయింది మాధురి.

తొలిరేయి ఆమెవైపు తొంగి చూడ్డానికి కూడా భయపడింది ఆ క్షణంలో.

* * *

తెల్లవారిన తర్వాత రాత్రి జరిగిన దానికి క్షమాపణ చెప్పడం కాదు, కనీసం రాత్రి పెద్దవాళ్ళకు తెలియకుండా తన తప్పుడు ప్రవర్తనను గుట్టుగా ఉంచినందుకు కృతజ్ఞతగా భార్యవైపు చూడ్డం కూడా చేయలేదు పవన్! ఏమీ కానట్టు అసలేమీ జరగనట్లు గబగబా లేచి తన పనులు చూసుకుని ఆఫీసుకెళ్ళిపోతుంటే అతడి తల్లి మెల్లగా అడిగింది.

"ఏమిరా! నీకే బుద్ధి ఇంకా పోదా?! పెళ్ళిచేస్తే బాగుపడతావనుకుంటే మరికాస్త అధ్వాన్నంగా తయారయ్యావేమిటి? హైములేక... మూర్ఖం, వచ్చేస్తోందని వాళ్ళు శోభనానికి ముహూర్తం పెట్టుకుని మన ఇంటికి వస్తే కనీసం వాళ్ళని పలకరించకపోగా తప్పతాగి వస్తావా? అదీ ఆటో డ్రైవర్ సాయంతో ఆ గదిలోకి చేరబడతావా?"

"ఇవన్నీ ఎవరు చెప్పారు?! అదేనా? అప్పుడే పెత్తనాలు చెలాయించడానికి తయారయిందా?" రుసరుసలాడాడు పవన్.

"ఛీ! నోర్ముయ్యరా! రాత్రి నీ అవతారం నేను చూసాను. అప్పుడొస్తే ఆ అమ్మాయి ముందు నేను దోషిగా నిలబడాలని రాలేదు. నా కడుపున చెడబుట్టావు కదరా!"

"ఫ్రెండ్స్ పార్టీకి రమ్మంటే వెళ్ళాను.. కాస్త అక్కడ ఎక్కువయింది. ఈ మాత్రానికే రాద్ధాంతం చేసేయాలా?"

"ఈ కుంటిసాకు మేం పదేళ్ళుగా వింటున్నదేరా? పదేపదే చెప్పడానికి నీకు సిగ్గనిపించడం లేదేమోగాని వినడానికి మాకు సిగ్గుతో తల వేలకొరిగిపోతోంది! అసలు ఇలాంటి పనులు చేయడానికి లజ్జగా లేదూ?"

లేదన్నట్టే చరచరా అక్కడినుండి వెళ్ళిపోయాడు పవన్.

ఈ మాటలు తలుపుచాటునుండి విన్న మాధురి

మ్రాన్పడిపోయింది. తన బ్రతుకు సర్వనాశనమయినందుకు అలా గోడకు చేరబడిపోయింది. అలా ఎంతసేపు ఉండిపోయిందో ఆమెకే తెలియలేదు.

తెలుసుకున్న మరుక్షణం ఓ నిర్ణయం తీసుకోవాలనుకుంది. ఆ నిర్ణయంలో తన కలలు కల్లలు కాకుండా ఉండాలనుకుంది. అయితే ఏం చేయాలి? పవన్‌కు చట్టరీత్యా విడాకులిచ్చి మరో పెళ్ళి చేసుకుని అతడితో తన మధుర స్వప్నాలు... ప్రతి స్త్రీ కనే మామూలు కలలు పండించుకోవాలా? అలా చేస్తే తన సమస్య




పరిష్కారమవుతుందని నమ్మకం ఉందా? తను పునర్వివాహం చేసుకున్న అతడు మంచివాడని, సద్గుణ సంపన్నుడని... తన కలలు పండించువాడని గేరంటీ ఏమిటి? అతడు ఇంతకన్నా ఘోరంగా ప్రవర్తిస్తే... ముందుగా వాకబు చేస్తే సరిపోతుందిగా? అనుకున్న ఆమెకు వెంటనే మరో అనుమానం వచ్చింది. పవన్ గురించి మాత్రం ముందుగా తెలుసుకోలేదా? పెళ్ళికి ముందే అందర్నీ అడిగారు. ఎవరు మాత్రం ఫలానా అతను చెడ్డవాడని చెపుతారు? అతడి తల్లిదండ్రులు మంచివాడని ఎవరుకూడా పవన్‌గురించి చెడ్డగా చెప్పివుండరు. అందుకే తను ఆ గోతిలో పడింది. ఇప్పుడు తన నిర్ణయంతో మరొకడ్ని చూసినా అతడి గురించి ఎంక్వయిరీ చేసినా గేరంటీగా అన్ని విషయాలు తెలుస్తాయని లేదు. అందుకే శుభకార్యం కూడా అయిపోయిన ఇతడితోనే మనుగడ సాగిస్తూ అతడిలో మార్పుకి ప్రయత్నించాలి! ఇది స్త్రీ జాతికి పిరికిమందు పోయడమని ఎవరైనా అనుకున్నా ఇప్పుడు తన పరిస్థితిలో ఇంతకన్నా చేసేదేం కనిపించడం లేదు అనుకుంది మాధురి.

అంతేగాని పదేళ్ళుగా తల్లిదండ్రులు తంటాలు పడుతున్నా మారని పవన్ మనసు ఈమె కలల కోసం మారుతుందని నిర్ణయించుకోవడం మాధురి పిచ్చి ఆశేనని తెలుసుకోలేకపోయింది.

ఓరోజు తప్పతాగి నలుగురు స్నేహితుర్ని వెంటేసుకుని మరీ వచ్చాడు పవన్!

అప్పుడు రాత్రి పదకొండు గంటలైంది. అందరికీ భోజనాలు పెట్టమన్నాడు భార్యతో! అప్పటికప్పుడు వండి వడ్డించింది మాధురి. వడ్డించేసరికి విస్కీ మత్తు కాస్త దిగిన పవన్ భార్యను వెళ్ళి విస్కీ బాటిల్ తెమ్మని ఆర్డరేశాడు. వినకపోతే స్నేహితుల ముందే కొట్టాడు.

ఈ గలాభాకు నిద్రపోతున్న పవన్ తండ్రి వెంకట్రామయ్య లేచారు. జరిగింది తెలుసుకొని కొడుకుమీదకు విరుచుకుపడ్డారు.

"నీవు మనిషివా పసువ్వా?! ఆడకూతుర్ని నీ తాగుడి కోసం అర్ధరాత్రి వేళలో రోడ్డుమీదకు పంపుతావా?" అంటూ ఆవేశంతో ఊగిపోసాగారు.

"అర్ధరాత్రి ఆడది ఒంటరిగా తిరగడం ప్రాక్టీసు. కావాలంటే ఇదే మార్గం. ఊరికనే వెళితే తప్పు పడుతుంది లోకం. అనవసరంగా మమ్మల్ని డిస్టర్బు చేయకుండా వెళ్ళనివ్వండి దాన్ని!" అన్నాడు పవన్ మత్తుగా.

"లోకంలో అందరు మగాళ్ళూ నీలాగే అనుకుంటే ఆడాళ్ళంతా రాత్రి పగలూ ఇక రోడ్డున పడే తిరుగుతారు. వాళ్ళలా తిరగడం మొదలుపెడితేనే మీలాంటి వెధవలకు పీరలుకట్టి ఇంట్లో కూర్చోబెట్టి బుద్ధొచ్చేలా చెయ్యచ్చు!" అన్నాడు వెంకట్రామయ్యగారు పళ్ళు కొరుకుతూ!

"ఏమిట్రా నీ మూలంగా మేం మాటలు కాస్తున్నాం. ఇందుకోసమేనా రెస్టారెంట్‌లో తినవివ్వకుండా మీ ఇంటికి తీసుకొచ్చావ్? అన్నాడు పవన్ స్నేహితుల్లో ఒకడు తాగిన మైకంలోనే!"

"ఏంరా ముసిలోడా! నోరుమూసుకుని లోనికిపోతావా? నాలుగంటించమంటావా" అంటూ చెయ్యెత్తాడు మరొకడు ఊగిపోతూ!

ఆ మాటలతో మాధురికి కోపం కట్టలు తెంచ్చుకుంది. ఒంట్లో రక్తం సలసలా కాగిపోయింది. మరాలోచించకుండా పొయ్యిమీద మరుగుతున్న చారుగిన్నెను గుడ్డతో పట్టుకుని రివ్వున విసిరేసింది వాగుతున్న వాళ్ళందరిమీదా! వెంటనే గిన్నెను విసిరేసి మూలనున్న చీపురుకట్ట అందుకుని బాదేసింది వాళ్ళని పిచ్చిదానిలా!

అందరూ గగ్గోలు పెడుతూ పారిపోయారు బయటకి!

ఇది చూసిన పవన్ రివ్వున ముందుకు వచ్చి మాధురి చెంప ఛెళ్ళుమనిపించాడు. మూలనున్న పచ్చడి బండతీసి కొట్టబోతే వెంకట్రామయ్య అడ్డుకున్నారు. విసురుగా వచ్చిన పచ్చడిబండ ఆయన తలకు తగిలి చివ్వున రక్తం చిమ్మింది.

రక్తాన్ని చూసి కళ్ళు తిరిగి పడిపోయింది మాధురి.

పవన్ చేతిలో పచ్చడిబండ దెబ్బ ఈసారి వెంకట్రామయ్యగారి గుండెమీద పడింది. అప్పటికే వీక్‌గా ఉన్న ఆ గుండె టక్కున ఆగిపోయింది.

అప్పుడే తలుపు తోసుకుని వచ్చింది అనసూయమ్మ

మౌనంగా మంచం పట్టడం తప్ప తనేం చేయలేననుకుంది కాబోలు, కోడలికి కొడుకుని అప్పగించి, "నా కొడుకు అమాయకుడు. వాడ్ని నీవే ఆదుకోవాలి! నువ్వూ మాలాగే వాడ్ని వదిలి వెళ్ళిపోతే వాడన్యాయం అయిపోతాడు. వాడ్ని నీవే మార్చి మంచిదారిలో పెట్టాలి! — పెడతావు. నాకా నమ్మకం ఉంది" అంటూ కన్నుమూసింది అనసూయమ్మ.

పవన్‌మీద తన కలంకు అతడి తల్లి స్వప్నాలు కూడా తోడైనందుకు అంత దుఃఖంలోనూ నవ్వువచ్చింది మాధురికి.

ఎన్ని అనర్థాలు జరిగినా, ఎక్కడ ఏ మారణకాండ సృష్టింపబడినా ఎందరి తలరాతలు మారిపోతున్నా కాలం మాత్రం కదిలిపోతూనే ఉంది, రోజులు... నెలలు... సంవత్సరాలను నెట్టేస్తూ...

అంతేకాకుండా కదులుతున్న కాలంతో మనుషుల్లో మనస్తత్వాల్లో ఎన్నో మార్పులు వస్తున్నా వాటితో సంబంధం లేని పవన్ మాత్రం తనలో ఏ మార్పూ రానివ్వడం లేదు.

ఆరోజు ఇంటికొస్తూనే భార్యను ఎగాదిగా చూసి పురుగును చూసినంత అసహ్యంగా ముఖంపెట్టి మాధురిమీద విరుచుకుపడ్డాడు పవన్.

"ఏమిటి... ఆ పువ్వులేమిటి? ఆ కొత్త చీరేమిటి?" అన్నాడు.

"ఈరోజు మన పెళ్ళిరోజని..." భయపడుతూనే చెప్పింది మాధురి.

"అయితే... అలా సానిదానిలా తయారవ్వాలా సిగ్గులేదూ? వెళ్ళు వెళ్ళి పాత చీర కట్టుకో!" అంటూ గదిలోకి వెళ్ళిపోయాడు విసురుగా.

మాధురి మనసు కకావికలమైపోయింది. గుండెనెవరో బలంగా పిండేస్తున్నట్టయింది. తల నేలకేసి కొట్టుకోవాలనిపించింది. అంత పనీ చేస్తే దానికీ తప్పుపట్టే భర్తకు భయపడి మౌనంగా రోదించడం తప్ప మరేమి చెయ్యలేకపోయింది.

వారం రోజుల తర్వాత...

ఆరోజు ఎందుకో ఆఫీసునుండి పెందలాడే ఇంటికొచ్చేసాడు పవన్! వస్తూనే "మాధురీ!" అంటూ మధువు చిలికిస్తున్న గొంతుతో పిలిచాడు.

ఎప్పుడూ లేని పిలుపు విని ఉక్కిరిబిక్కిరయింది మాధురి. ఆమెకు అది కలో నిజమో అర్థం కాలేదు. అందుకే ఒకసారి తనను తను గిచ్చుకుని అది వాస్తవమేనని తెలుసుకుంది. తెలుసుకుని మరింత ఆశ్చర్యపోయింది.

"ఏం మాధురీ!? పిలిస్తే పలకవేం?" మరింత ప్రేమ ఒలకబోసాడు పలకరింపుతో.

"అబ్బే! ఏం లేదండి!" గొంతులో కంగారును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తూ అంది.



కూతురు

'కూతురు' అనే నవల రాసిన రచయిత్రికి ఓ పాఠకుడు ఇలా ఉత్తరం రాశాడు.

"ఇరవై రూపాయలు పంపుతున్నా. మీ కూతుర్ని పంపగలరు"

—డా.ఆర్.విజయకుమార్
(రెడ్డిపాలెం)

వెంటనే ముఖాన్ని విషాదంతో నింపేసుకుని, "మాధురి! నాకో సహాయం చేయాలి!" అన్నాడు.

"ఏమిటో చెప్పండి?!" దేవతైనా కనుల భక్తుడిని ఇంత తొందరగా అడగదేమో!

"మరేం లేదు మాధురి! నేను ఆఫీసులో డబ్బు ఇరవై వేల రూపాయలు నా సొంతానికి వాడేసాను. అది తెలుసుకున్న నా కొలీగ్ ఒకడు పై రిపోర్టు చేసాడు మేనేజర్‌తో! ఇప్పుడవి ఇమీడియట్లీ జమ చేయకపోతే నన్ను సస్పెండ్ చేస్తారు... కనుక నీవు నాకో సహాయం చేయాలి"

"ఏమిటది?"

"నీ వస్తువులు ఇస్తే తాకట్టు పెట్టి ఆ డబ్బు కట్టేస్తాను. ఓ రెండు నెలల్లో లోనుపెట్టి మరలా విడిపించేస్తాను"

మాధురి మారుమాట్లాడకుండా తన దగ్గరున్న బంగారు వస్తువులన్నీ ఇచ్చేసింది. చాలదంటే పుస్తెలతాడు కూడా ఇచ్చి పసుపుకొమ్ము పసుపుతాడుకు కట్టుకుని వేసుకుంది.

అవి తీసుకుని కనీసం భార్యవైపు కృతజ్ఞతగా కూడా ఓ చూపు చూడకుండా వెళ్ళిపోయాడు. దానికి మాధురి మనసు మరోసారి గాయపడి బాధగా మూలిగింది.

వస్తువులు తీసుకెళ్ళిపోయిన పవన్ ఆరోజు రాలేదు. మరుసటిరోజుకూడా కనబడకపోయేసరికి మాధురి మన







దెబ్బ

"యూవండీ. ఎదురింటి కుర్రాడు కిటికీలోంచి నన్ను చూస్తున్నాడు. కర్టెన్ వెయ్యండి —"

"హా. నిన్నోసారి చూడనీ... ఆ దెబ్బలో వాడే వేసుకుంటాడు కర్టెన్ —"

— ఎం.వి కిరణకుమార్
(విజయవాడ)





అబ్బ

"అబ్బా! నీ వంట అద్భుతంగా వుంది. మీ అమ్మ దగ్గర నేర్చుకున్నావా?"

"కాదండీ. మా నాన్న దగ్గర"

—టి.బిందూ శ్రీనివాస్ (సిరిసిల్ల)

ను కీడు శంకించింది. గుండె దడదడా కొట్టుకోసాగింది. తండ్రికి కబురుచేసి జరిగింది చెప్పింది. ఇద్దరూ ఆఫీసుకు వెళ్ళి అడిగారు.

"అతడు మీకేమవుతారు?" గోపాలకృష్ణ గారిని ఉద్దేశించి అడిగాడు మేనేజర్.

"నా అల్లుడండి. ఈమె నా కూతురు మాధురి".

"అంటే మా పవన్ భార్య!" ఆశ్చర్యంగా అడిగారు.

"అవునండి! అరె ఈమెకు ఒంట్లో బాగోలేదని కనీసం మంచంమీద నుండి కాలు కింద మోపడం లేదని చెప్పి, డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళాలని పర్మిషన్ పెట్టుకుని మరీ వెళ్ళిపోయాడే! ఈరోజు అసలు రానేలేదు"

"తను ఆఫీసులో డబ్బేదో కట్టాలని ఇంటి దగ్గర చెప్పి వచ్చి ఇప్పటివరకూ రాలేదండి!" అన్నారు గోపాలకృష్ణగారు.

"అటువంటిదేమీ లేదండి! ఇంకెక్కడైనా కట్టాలని వెళ్లారేమో తెలియదు"

అప్పుడు మాధురి అంది.

"ఈ ఆఫీసులోనే కట్టాలన్నారండి! ఆయన ఎకౌంట్‌లో తక్కువ వచ్చిందని..."

"ఆయనకూ క్యాష్‌కీ ఏమీ సంబంధం ఉండదమ్మా! ఆయన ఎకౌంట్స్ రాస్తారంతే!"

అంతే! మాధురి ముఖం తిరిగినట్లయింది. అంటే అర్ధాంగి దగ్గర అబద్ధం చెప్పి అగ్నిసాక్షిగా కట్టిన పుస్తెల తాడు దగ్గరనుండి ఒలుచుకుపోవడానికి సాహసించారన్న మాట! అని అనుకోగానే గొల్లున ఏడ్చేసింది మాధురి. తండ్రి ఆమెను ఓదార్చి ఇంటికి తీసుకుపోయారు.

* * *

ఆరోజునుండి మాధురి భర్త కోసం ఎదురుచూడ్డం మానేసింది. భర్త రూపం కళ్ళ ముందుకు రాగానే అసహ్యించుకోసాగింది. అతడి ఉనికే తనకు అక్కర్లేదనుకుంది.

కాని ఆ ఏహ్యభావం రెండు రోజులే ఉంది. తరువాత ఏ ఆటో వచ్చినా, కారు హారన్ వినిపించినా గుమ్మం వరకూ వచ్చి బయటకు చూడసాగింది మాధురి. భర్త ఏ క్షణానైనా రావచ్చని.

రాత్రి పగలూ అనకుండా ఎదురుచూసింది.

కళ్ళల్లో వత్తులు వేసుకుని మరీ ఎదురుచూసింది. ఆ చూడ్డం ఒకరోజు రెండు రోజులూ కాదు. సరిగ్గా ఇరవై రోజులు చూసింది.

ఆరోజు ఇంటిముందు హారన్ వినిపిస్తే నీరసంగా, నిస్సత్తువగా గదిలో గోడకు చేరబడి కూర్చున్న మాధురి గబుక్కున లేచివెళ్ళింది.

ఇంటిముందు ఆటో బదులుగా వేన్ ఆగింది.

అది తెల్లరంగు వ్యాన్!

హాస్పిటల్ వ్యాన్ అందులోంచి స్ట్రెచర్‌తో ముఖం మీదకు తెల్లనిగుడ్డ కప్పిన శవాన్ని దించారు హాస్పిటల్‌వాళ్ళు.

మాధురి పరుగున వెళ్ళి శవం ముఖంమీద గుడ్డను తొలగించి కెవ్వున అరిచి స్పృహ కోల్పోయింది.

ఆమె మరలా స్పృహలోకి వచ్చేసరికి చుట్టూ జనం.

"భర్త అనురాగం కోసం అల్లాడిన ఆమె చివరికి అతడి జీవంలేని కట్టెను చూసి షాక్ తింది. ఎప్పటికి తేరుకుంటుందో ఏమో" అంది ఒకామె.

"చాల్లేమ్మా! గొప్పోటి భర్త! ఉన్నదంతా ఒలుచుకుపోయి తప్పతాగి లాడ్జిలో గడిపి, డబ్బయిపోగానే రోడ్డెక్కి లారీకింద పడ్డాడు మత్తులో. అట్టాంటి మగాడు ఉంటేనేమి, ఊడితేనేమి... నాలాంటి దాన్నయితే ఎప్పుడో తిరగబడి ఈ గతి పట్టిద్దును" అంది మరొకామె.

ఇవన్నీ విన్న మాధురి భారంగా కళ్ళు తెరిచి చూసింది. ప్రక్కనే తల్లిదండ్రి డాక్టరు గారు ఉన్నారు.

"ఏమ్మా ఎలా ఉంది" అడిగారుడాక్టరుగారు.

ఏమీ మాట్లాడలేదు మాధురి. ఆమె మౌనంలో, చూపులో శూన్యం ఆవరించి ఉంది.

"బాగా రెస్టు తీసుకోనివ్వండి... ఆమె మాటకు మీరు వ్యతిరేకంగా ఏమీ చెప్పడానికి ప్రయత్నించకండి" అని గోపాలకృష్ణగారితో చెప్పి వెళ్ళిపోయారు డాక్టర్.


* * *

గోపాలకృష్ణగారు ఏడుస్తున్న కూతురి తల నిమిరారు. ఆమె వర్తమానంలోకొచ్చి లేచి తండ్రి ముఖంలోకి చూస్తూ "ఎందుకు నాన్నా? ఎందుకు అమ్మా, మీరూ నా తిరస్కారానికి అంతలా ఆశ్చర్యపోతున్నారు. ఆఫీసు నుండి ఆయన తరపున వచ్చే డబ్బు గాని, నాకిస్తానన్న ఉద్యోగంగాని నాకెందుకూ? నేను ఆయననుండి అవి కోరుకుని అతడ్ని పెళ్ళి చేసుకోలేదు. నేనతడ్ని చేసుకున్నది అతడి అనురాగం కావాలి, నన్ను ఆప్యాయంగా చూసుకోవాలని! అర్ధాంగి అంటే అర్ధభాగంగా అతనిలో ఐక్యంచేసుకుంటారని, అక్కున చేర్చుకుంటారని వచ్చాను. అంతేగాని అతడి ఆస్తి ఐశ్వర్యాలు చూసి కాదు. వాటి కోసమే అయితే నేను అతడ్ని పెళ్ళి చేసుకోనవసరం లేదు. మీరు నాకు ఇచ్చిన ఆస్తి ఐశ్వర్యాలు లేవా?! ఒకవేళ లేకపోయినా నన్ను నేను పోషించుకోడానికే అయితే నాకున్న చదువుతో ఆపాటి ఉద్యోగం సంపాదించుకోలేనా? నాకు నేనుగా బ్రతకడం కోసమైతే అవన్నీ పొందే శక్తి తల్లిదండ్రులుగా మీరు నాకిచ్చారు. కాని ప్రతి స్త్రీ భర్తనుండి కోరుకునే సౌభాగ్యాన్ని మాత్రం ఆయన నాకివ్వలేదు. అందుకే అతడివైన ఏవీ నాకు అక్కరలేదు"

"అదికాదమ్మా..." ఇంకేదో చెప్పబోయారు గోపాలకృష్ణగారు.

"ప్లీజ్ నాన్నగారూ! నన్నిక బలవంత పెట్టకండి... మిమ్మల్ని కూతురిగా నేను కోరుకునేదొక్కటే... ఆయనవేమీ నాకు సంక్రమించేలా చేయకండి! కూతురి మీద మీకు మమకారం ఉంటే నాకీ సహాయం చేయండి చాలు!" అంటూ ముడుచుకుని కూర్చున్న ఆమె మోకాళ్ళమధ్య తల పెట్టుకుని వెక్కివెక్కి ఏడవలేదు. మనోధైర్యంతో నిలుచుంది.

ఇప్పుడామె ఒరిస్సా స్టేట్ ఛత్రపూర్‌లోవున్న ఐ.ఆర్.ఆర్‌లో చీఫ్ ఇంజనీర్‌గా వర్క్ చేస్తోంది. ఒంటరిగానే ఉంటోంది. *






చర్య

"జనాభా నియంత్రణకు మీరేం చర్యలు తీసుకుంటున్నారు?"

"రైళ్ళు, విమానాల సంఖ్యను గణనీయంగా పెంచాం —" ఠక్కున చెప్పాడు మంత్రి.

— గుంటు శ్రీనివాస్ (కిడిమి)

